01ATP28F_01ATP28F.qxd 28-02-2024 PM 11:20 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# విద్యుత్,తాగునీటి సమస్యలతో రాష్ట్రం సతమతం

**- ల్యాండ్ టైటిల్ చట్టం ద్వారా రైతులకు కీడు**
**- ధర్మవరంలో పాలెగాళ్ళ పాలన**
**- గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శ**



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నెలకున్న విద్యుత్, తాగునీటి కొరతలతో అన్నివర్గాల ప్రజలు సతమతం అవుతుండగా కొత్తగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ చట్టం ద్వారా రైతులు తమ భూములను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ధర్మవరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాగునీటి కష్టాలు తమ దృష్టికి రాగానే తాను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకపోతే తన సొంత నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు చెప్పారు. చెప్పిన ప్రకారం సమస్య ఉన్న ఆయా గ్రామాలను గుర్తించి గ్రామ పెద్దల సహకారంతో తన సొంత నిధులను వెచ్చించి తాగునీటిని కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేలోపల సాధ్యమైనన్ని గ్రామాల్లో విద్యుత్ మోటార్లు, పైపులైన్ల రిపేరీ, విద్యుద్దీకరణ చేయించి తాగునీటిని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాల వల్ల గ్రామ పంచాయితీలలో నిధులు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకుందన్నారు. విద్యుత్ కొరత ప్రజలను పట్టిపీడిస్తోందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ పాలనలో 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇచ్చారని, ఇప్పుడు రోజుకు కేవలం నాలుగైదు గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తున్నారని ఆయన తెలిపారు. అయినప్పటికీ ఏకదాటిగా ఇవ్వకుండా పలుమార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని వాపోయారు. రాత్రిపూట కేవలం 2 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లోఓల్టేజీ కారణంగా గత 2 నెలల్లో పలు విద్యుత్ మోటార్లు కాలిపోయాయని ఆయన వాపోయారు. ఎన్నికల సమయంలో కూడా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణాలో 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేస్తున్న విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. స్వార్థంతో రాష్ట్రాన్ని ఏవిధంగా నాశనం చేయాలో ఆవిధంగా నాశనం చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూడురాజధానుల పేరుతో రాష్ట్రంలో పరిపాలన గందరగోళ పరిస్థితికి తెచ్చారని ఆయన వాపోయారు. విశాఖలో వేల ఎకరాలను దోచుకున్న జగన్ అక్కడే రాజధానిని నిర్మించాలని పట్టుపడుతున్నారని ఆరోపించారు. రూ.500 కోట్ల ఖర్చుతో విలాసవంతమైన భవనాన్ని కూడా నిర్మించారని ఆయన గుర్తుచేశారు. నికరమైన రాజధాని ఉంటేనే తగిన ఆదాయం సాధ్యమని ఆయన తెలిపారు. కొత్తగా ప్రభుత్వం తెచ్చిన లాండ్ టైటిల్ యాక్టు ద్వారా రైతులకు భూములు దక్కవన్నారు. తిరిగి జగన్ సిఎం అయితే రైతుల భూములన్నీ వైసిపి వారి ఆధీనంలోకి పోయే ప్రమాదం కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు. భూ సమస్యలపై న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కుకూడా జీఓ ద్వారా లేకుండా చేశారని ఆయన దుయ్యబట్టారు. ఈ చట్టాన్ని అమలు కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలను కోరారు. ఎర్రచందనం, మట్టి, ఇసుక, లిక్కర్‌లతో దోచుకున్న సొమ్ముతో ఈ ఎన్నికల్లో గెలవాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. అయితే చాలా నియోజకవర్గాల్లో వైసిపికి కనీసం డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. సైకో జగన్‌ను ఇంటికి సాగనంపాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**ధర్మవరంలో పాలెగాళ్ళ పాలన :**

ధర్మవరం నియోజకవర్గంలో పాలెగాళ్ళ పాలన సాగుతోందని గోనుగుంట్ల ఆరోపించారు. పోలీసులను అదుపులో పెట్టుకుని ఎంఎల్ఎ కేతిరెడ్డి యధేచ్ఛగా సాగించిన అవినీతి, అక్రమాలతో రూ.3500 కోట్ల నుండి రూ. 4 వేల కోట్ల వరకూ సంపాదించారని ఆయన ఆరోపించారు. పోలీసు స్టేషన్‌లోనే బెదరించి కొందరినుండి భూములను రిజిష్టర్ చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. కేతిరెడ్డి బాదితులే ఎంఎల్‌ఎను తరిమికొట్టే సమయం ఆసన్నం అయ్యిందని ఆయన తెలిపారు. జడ్జితో పాటు డిఎస్‌పి స్థాయి అధికారితో విచారణ జరిపించి కేతిరెడ్డిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. బాదితులకు తిరిగి వారు పోగొట్టుకున్న ఆస్తులను తిరిగి ఇప్పిస్తామని ఆయన బరోసా ఇచ్చారు. ఇప్పటికైనా బాదితులకు క్షమాపణ చెప్పి దౌర్జన్యంతో లాక్కున్న ఆస్తులను తిరిగి ఇచ్చివేయాలని ఆయన కేతిరెడ్డికి హితవు పలికారు.

**అతి త్వరలో ఎన్నికల ప్రచారం :**

ధర్మవరం ఎంఎల్‌ఎగా తాను పోటీ చేస్తానని, లక్షకు పైగా మెజారిటీతో గెలుస్తానని గోనుగుంట్ల సూర్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. నాలుగైదు రోజుల్లో తాడిమర్రి మండలం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. తాడిమర్రి మండలం, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం రూరల్, ధర్మవరం పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు.

# రాయలసీమపై బిజెపి ఫోకస్

**- రెండు పార్లమెంట్ స్థానాలు.. రెండు అసెంబ్లీ స్థానాలపై పట్టు కోసం యత్నం**
**- టిడిపి-జనసేన కూటమితో బిజెపి పొత్తు ఉన్నట్లే**



గోనుగుంట్ల సూర్యనారాయణ



దేవగుడి ఆదినారాయణరెడ్డి



నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



సత్యకుమార్



విష్ణువర్ధన్‌రెడ్డి



పరిపూర్ణానందస్వామి

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమితో పొత్తు దాదాపు ఖరారైనట్లేనని సీట్ల విషయంలో మాత్రమే బిజెపికి ఎన్ని సీట్లన్నది స్పష్టత రావడం లేదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. టిడిపి-జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఢిల్లీలో బిజెపి ముఖ్యులను కలిసి వచ్చిన తర్వాత అధికారికంగా చర్చలు జరగనప్పటికీ అంతర్గతంగా ఇరు వర్గాల ప్రతినిధుల ద్వారా రాయభారం నడుస్తోందని, త్వరలో క్లారిటీ వస్తుందని బిజెపి-టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో రాయలసీమ జిల్లాలపై బిజెపి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాయలసీమలోని హిందూపురం, రాజంపేట లోక్‌సభ సీట్లను, ధర్మవరం, ప్రొద్దుటూరు శాసనసభ స్థానాల విషయంలో భారతీయ జనతాపార్టీ పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. రాయలసీమలో మరో రెండు శాసనసభ స్థానాలు ప్రతిపాదించినప్పటికీ కడప జిల్లాలో పొద్దుటూరు, శ్రీ సత్యసాయి జిల్లాలో ధర్మవరం అసెంబ్లీ స్థానం కోసం టిడిపి-జనసేన కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థులకు కేటాయించాలని అడుగుతున్నట్లు తెలుస్తోంది. జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే దేవగుడి ఆదినారాయణ రెడ్డి ప్రస్తుతం బిజెపిలో ఉన్నారు. దేవూరి ఆదినారాయణరెడ్డి బిజెపి ముఖ్యులతో మంచి సంబంధాలు ఉన్నాయి. దేవగుడి ఆదినారాయణరెడ్డి అన్నకుమారుడు నారాయణ రెడ్డి కుమారుడు భూపేష్‌రెడ్డి జమ్మలమడుగు టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. భూపేష్ రెడ్డి టిడిపి తరుపున చురుగ్గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జమ్మలమడుగు టిడిపి టికెట్టు భూపేష్‌రెడ్డికే వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పొద్దుటూరు శాసనసభ స్థానం నుంచి బిజెపి తరుపున దేవగుడి ఆదినారాయణ రెడ్డి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్లు తెలియవచ్చింది. దేవగుడి ఆదినారాయణరెడ్డి కుటుంబంలో ఒకరు ఒక శాసనసభ స్థానం నుంచి పోటీ చేస్తే ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఇతర పార్టీల తరుపున అదే నియోజకవర్గంలో పోటీ చేయకూడదని కండీషన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దేవగుడి ఆదినారాయణరెడ్డికి పొత్తులో భాగంగా పొద్దుటూరు టికెట్ ఇస్తారా.. జమ్మలమడుగు టికెట్ ఇస్తారా అన్నది ఆ ప్రాంతంలో ఉత్కంఠత ఉంది. ఇదే సమయంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం స్థానం నుంచి బిజెపి తరుపునపోటీ చేయాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోనుగుట్ల సూర్యనారాయణకు కూడా బిజెపి రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర నాయకులతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో కూడా మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణకు మొదటి నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని చెబుతుంటారు. ఈ పరిస్థితుల్లో మిగతా 4 లో...

# చౌక బియ్యం...దారి మళ్లిన వైనం..!

**✦ ఎరక్కపోయి ఇరుక్కుపోయానని అమ్మేసింది ఒకరు.. ✦ గమ్యస్థానం చేర్చకుండా మాయచేశాడని మరొకరు..!**

**తాడిపత్రి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

దొంగలు దొంగలు కలసి ఊళ్లు పంచుకోవడమనే సామెతను గుర్తుకు తెచ్చే సంఘటన ఇటీవల యాడికి మండలంలో చోటు చేసుకుంది. తన లారీలో తనకు తెలియకుండా అక్రమ సరుకు లోడు చేశారని ఒకడు ఆ సరుకును అమ్మేయగా..తాను ఏది లోడు చేస్తే దాన్ని గమ్యస్థానం చేర్చకుండా మధ్యలోనే మాయ చేశాడని మరొకడు పోలీసుల ఎదుట వాపోయిన సంఘటనకు మంగళవారం రాత్రి యాడికి పోలీసు స్టేషన్ వేదికగా మారింది. వివరాల్లోకి వెళితే..!

**- నాంది పడింది ఇలా..!**

యాడికి మండలం రాయలచెరువులోని చందన గేటు వద్ద ఉన్న ఓ లారీ యజమాని తన రెండు లారీలకు హైదరాబాద్‌లో లోడు ఎత్తుకున్నాడు. సదరు లారీలలో ఒకటి రాప్తాడు వద్దకు రాగానే తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులకు చిక్కింది. అందులో చౌకబియ్యం రవాణా అవుతుండటంతో ఆ లారీని రాప్తాడు పోలీసు స్టేషన్‌కు తరలించి అందులోని దాదాపు 30 టన్నుల చౌక బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సంఘటనను తెలియజేస్తూ సదరు లారీ యజమాని చౌకబియ్యం ఎత్తించిన లారీ ట్రాన్స్‌పోర్ట్ బ్రోకర్‌కు, సరుకు యజమానికి ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదు.

**- దారి మళ్లింది ఇలా..!**

దిక్కుతోచని స్థితిలో ఉన్న లారీ యజమానికి బాగా పరిచయమున్న ఓ రౌడీషీటరు, మరో అధికారి చక్కటి సలహా ఇచ్చారు. రెండో లారీలోని చౌక బియ్యాన్ని విక్రయించి మొదటి లారీని విడిపించుకోమని వారు సలహా ఇచ్చారని విశ్వసనీయ సమాచారం. వారు చెప్పినట్లే రెండో లారీలోని రూ. 11 లక్షలకు పైగా విలువైన సరుకును రూ. 6 లక్షలకు పైచిలుకు మొత్తానికి బాధిత లారీ యజమాని అమ్మేశాడు. ప్రస్తుతం విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన లారీకి రూ.16 లక్షలు పైగా జామీను ఇచ్చి విడిపించుకోమని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. కొద్ది రోజుల తర్వాత తాను పంపిన రెండు లారీల సరుకు గమ్య స్థానం చేరకపోవడంతో మిగతా 3 లో...

# వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు రాయితీ పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**





కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, తదితరులు, చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 5వ ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం కింద ఈ ఏడాది మూడవ విడతగా 2 వేల చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో 1,078 కోట్లను వరుసగా నాల్గవ ఏడాది సున్నా వడ్డీ పంట రుణాల కింద రబీ 2021-22, ఖరీఫ్ 2022కి సంబంధించి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్నలకు 215.98 కోట్ల వడ్డీ రాయితీ సొమ్మును బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమాదేవి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా ఐదవ ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ మిగతా 4 లో...



**రాష్ట్ర ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం :** అనంతపురం రూరల్ ఏ.నారాయణపురం గ్రామానికి చెందిన రైతు భాస్కర్‌రెడ్డి రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందాడు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియచేశారు.



**చాలా సంతోషంగా ఉంది :** అనంతపురం రూరల్ ఆచారిపల్లి గ్రామానికి చెందిన రైతు వెంకటరామిరెడ్డి వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందాడు. ఈ సందర్భంగా ఆయన కూడా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మిస్సింగ్ కేసుల్లో నిర్లక్ష్యంను ఉపేక్షించేది లేదు

**- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**
**- తనిఖీలను ముమ్మరం చేయండి**
**- జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

జిల్లాలో పాత కేసులపై పురోగతి ఉండాలని, మిస్సింగ్‌కేసులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పుట్టపర్తి సాయిఅరామం నందు నెలవారి నేర సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున టీం వర్క్ చేయాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, మద్యం డబ్బు, బార్డర్ చెక్‌పోస్టుల వద్ద అక్రమ రవాణ జరిగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హత్య కేసుల్లో ముద్దాయిల అరెస్ట్ పెండింగ్ ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గస్తీలు పటిష్ఠంగా నిర్వహించినప్పుడే నేరాలను కట్టడి చేయగలమని, నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు వివరాలను తెలుసుకోవాలన్నారు. మద్యం మత్తులో చిన్నచిన్న వివరాలు పెద్దవిగా మారుతాయని, కనుక బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని నేరాలకు పాల్పడకుండా బైండోవర్ చేయాలని, సాక్ష్యాధారాలతో సంబంధిత కోర్టులలో అభియోగపత్రాలు దాఖలు చేయాలన్నారు. కేసుల ట్రయల్ త్వరగా జరిగే విధంగా సాక్ష్యాలు సరైన రీతిలో సేకరించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలు తరచూ గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా వర్గవిభేధాలు, రాజకీయ గొడవలు జరిగినాయా? ఇప్పుడు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయా ప్రాంతాలపై ఆరాతీశారు. తరచూ వాహన తనిఖీలు చేపట్టాలని, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో కేసులు, మిస్సింగ్, మిగతా 3 లో...



ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

# రాష్ట్ర వ్యాప్తంగా ఏకపక్షంగా సునామీలా తెదేపా ఫలితాలు

**- నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్న ప్రజలు...**
**- జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఛీ కొట్టడం ఖాయం...**
**- తెదేపా, జనసేనను ప్రజలు ఆశీర్వదించడం ఖాయం....తెదేపా అభ్యర్థి కాలవ**

**రాయదుర్గం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ సునామీలాగా రానున్న 2024 ఎన్నికల్లో ఫలితాలు ఏకపక్షంగా ఉండబోతున్నాయని, తెలుగుదేశం-జనసేన కూటమి 165స్థానాలకు పైగా విజయదుందుభి మోగించబోతున్నాయని మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు, తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. బుధవారం సాయంకాలం పట్టణంలోని 15వ వార్డులో మన కోసం మన శీనన్న కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం-జనసేన కూటమి తాడేపల్లిలో జరిగిన సభే మా భలానికి భలగానికి పెద్ద ఉదాహరణ అన్నారు. మేము వార్డుల్లో కానీ, పల్లెల్లో కానీ తిరుగుతున్నప్పుడు మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మమల్ని ఆశీర్వదిస్తున్నారన్నారు. నేను ఏదో పథకాలు ఇస్తున్నాను, ఆ పథకాల వల్ల లబ్ధి పొందిన మహిళలు నాకే ఓటు వేస్తారనే భ్రమలో జగన్‌మోహన్‌రెడ్డి బ్రతుకుతున్నాడన్నారు. అది వాస్థవం కాదని, మహిలలోనే వైసీపీ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, వారి ఆదరనే మనకు తెలియజేబుతోందన్నారు. రాయదుర్గం పట్టణంలోని 15వ వార్డులో తిరుగుతున్నప్పుడు మహిళలు స్వచ్ఛందంగా ఇళ్ల నుండి బయటికి వచ్చి మాతో మా కరపత్రాలు తీసుకొని మిగతా 3 లో...

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

**- రాజకీయ పార్టీలు సహకరించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు , హాజరైన సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:**

18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేస్తున్నామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలియజేశారు. బుధవారంస్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల అంశాలపై వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంనందు జిల్లా కలెక్టర్ తోపాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డిఆర్‌ఓకొండయ్య, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక వసతులు కల్పించామని, 80 సంవత్సరాల నిండి నడవలేని వృద్ధులు, 40% పైబడి వికలత్వం ఉన్న వికలాంగులకు వారి ఐహిచ్ఛకం మేరకు ఫారం 12డి ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్ద నుండి వారు ఓటు వేసుకోవచ్చన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటిగ్‌సమయంలో గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతోందని, 176 రూట్ కేంద్రాలు ఏర్పాటు, మడశిర నియోజక వర్గం 237 పోలింగ్ కేంద్రాలు, హిందూపురం 253, పెనుకొండ 265, పుట్టపర్తి 238, ధర్మవరం 287, కదిరి 281 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు, చేర్పులు చేయాలంటే నియోజకవర్గ ఎన్నికల అధికారి పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల అనుమతితో చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమీషన్ ఆదేశించిందన్నారు. సార్వత్రికక ఎన్నికల సమయంలో 12 వేల మంది సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇంతియాజ్, గంగాధర్, పెద్దన్న, కాం గ్రెస్ పి.గంగాధర్, టిడిపి మనోహర్, బిఎస్‌పి సుబ్బరాయుడు, జనసేన అబ్దుల్, రాజకీయ పార్టీల ప్రతినిధి నాగరాజు, ఆర్‌డిఓలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివసాయి రెడ్డి, మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడు వచ్చే వరకు ఈ ప్రభుత్వానికి గుర్తుకు రాలేదా..

### - పార్టీ జెండా కట్టుకుని పనులు చేయడం ఏంటి
### - దుర్గం టిడిపి నాయకులు ఫైర్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పార్టీ జెండాను పట్టుకుని పనులు చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం మనిరేవు పంచాయితీ సంబంధించిన నూసి కొట్టాల తండా గ్రామవాసులు కళ్యాణ దుర్గం టిడిపిఅభ్యర్థి అమిలినేని సురేంద్రబాబును మా గ్రామానికి రహదారి సక్రమంగా లేదని బాగు చేయాలని అభ్యర్థించరు. దీంతో అమిలినేని యుద్ధ ప్రతిపాదికన పనులు మొదలు పెట్టారు. ఇది తెలుసుకున్న అధికార పార్టీ, అధికారులు అడ్డుకున్నారు. మీరు పని చేయడానికి అనుమతిలే దని పనులుఆపారు. జిల్లా అధికారు లు కూడా వెంటనే పనులు మొదలు పెట్టారు. అంటే మా నాయకుడు వచ్చి పనులు మొదలు పెట్టే వరకు రహదారి ఈ ప్రభుత్వంకు అధికారులకు గుర్తు రాలేదా అని దుర్గం టిడిపి నాయకులు తప్పు పట్టారు. మరి జెసిబిలకు పార్టీ జెండాలు కట్టి పని చేయించడం అధికారులకు ఎంత వరకు సమంజసమో తెలియాలన్నారు.

## మునుపెన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అమిలినేనికి స్వాగత ఏర్పాట్లు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



అమిలినేని సురేంద్రబాబు

నియోజకవర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మొట్టమొదటి సారిగా 29న కళ్యాణదుర్గంకురాబోతున్నారు. గురువారం పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్దకు 11 గంటలకు చేరుకుంటారు. అంతకు మునుపు శ్రీఅక్కమాంబ ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. సాయిబాబా దేవాలయం నుండి టి సర్కిల్ మీదుగా వాల్మీకి సర్కిల్ నుంచి శెట్టూరు రోడ్డు బ్రహ్మయ్య దేవాలయం అమిలినేని సురేంద్రబాబు విచ్చేస్తారని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు శర్మాస్‌వలి తదితరులు తెలిపారు.

## ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్న కార్పొరేట్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌ను సీజ్ చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ముందర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మహ్మద్ ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందునే విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులకు మాయమాటలు చెప్పి టెక్నో ఈ టెక్నో ఐకాన్ వంటి కోర్సుల పేర్లుచెప్పి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా అధికారలు స్పందించి లక్షల్లో వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు శివమూర్తి హర్షవర్ధన్ పట్టణ సహాయ కార్యదర్శి అజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, జయంత్, బాలు అనిల్, చిదానంద, సిద్దు, సింహాద్రి, అరుణ్, మంజు, అభి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల తనిఖీలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

పట్టణంలో నేడు (బుధవారం) పట్టణ సిఐ హరినాథ్ ఆధ్వర్యంలో పలు అనుమానితుల ఇళ్లను సోదాలు నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టణంలో ఎలాంటి అసాంఘీక శక్తులు అల్లర్లకు పాల్పడకుండా ఉండటానికి కార్డన్ సర్చ్‌లో భాగంగా ఇలా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## మార్చి 1న ఏపిటిఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి - ఏపిటిఎఫ్ శెట్టూరు

శెట్టూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండల ప్రధాన కార్యదర్శి

ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ సబ్ కమిటీ సమావేశంలో భాగంగా ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న నేటి పాలక వర్గం హామీను మరిచి బలవంతపు జిపిఎస్ విధానాన్ని అమలు చయడం పట్ల ఏ పిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ తీవ్రంగా ఖండించడం జరిగింది. ఉ ద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలకు ఊసే లేదని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి మార్చి 1న కళ్యాణదుర్గం పాత తాలూకా కేంద్రంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మండలం నుంచి ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని, ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు విజయ్‌కుమార్, మురళీలు, రాష్ట్ర కౌన్సిలర్ టి.కృష్ణ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరన్న, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవికుమార్, సీనియర్ నాయకులు ఏరిస్వామి, సత్యనారాయణ, బషీర్, శివప్ప, అట్టే ఓబులేసు, నాయకులు వీరభద్ర, నాగేష్, సిద్దార్థ, మోహన్, సిద్ద గంగప్ప, కరియన్న, మల్లికార్జున, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం....



సైన్స్‌డేను నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: : పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో పాఠశాల అధ్యక్షులు పొరాళ్ల ధనార్జున, హెచ్ఎం రాజేశ్వరీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయంతి సురేష్ చేశారు. ఈ సందర్భంగా సెన్స్ ఫెయిర్‌లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాములైన ప్రాజెక్టులు నిర్వహించారు. సెన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబవరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతల ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అచార్యులు చంద్రకళ, మహాదేవి, భవాని, ఆచార్య బృందం, పాఠశాల కార్యదర్శి కోశాధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై వివిధ పార్టీలతో ప్రత్యేక సమావేశం...

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ల జాబితా జాగ్రత్తలు పడాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఈఆర్ఓ కరుణాకుమారీ అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబందించిన క్లైములు, తొలగింపులు, మార్పులు, చేర్పులు పై వివరించారు. అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించి ఓటింగ్ బ్యాలెట్ గురించి వివరించారు. అనంతరం ఐదు మండలాల తహసీల్దార్లకు జాబితాపై పక్కా ప్రణాలిక రూపొందించాలని, ఓటింగ్ బ్యాలెట్లపై కార్యాలయంలో ఈవిఎం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## కర్ణాటక మద్యం సీజ్ వ్యక్తి అరెస్ట్

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



పట్టుబడిన మద్యంను చూపుతున్న ఎస్సైగురుప్రసాద్‌రెడ్డి

అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన సంఘటన డి.హీరేహాళ్ మండలంలో చోటు చేసుకుంది. బుధవారం డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి అందించిన వివరాల మేరకు మండల పరిధిలోని హొసగుడ్డం గ్రామం నందు హనుమేష్ అనే వ్యక్తి ఇంటిలో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అందిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ గంగన్న, సిబ్బందితో వెళ్లి నింధితుడు ఇంటిలో తనిఖీలు చేపట్టగా కర్ణాటకకు చెందిన 40టెట్రా ప్యాకెట్లు లభ్యమయ్యాయని ఎస్సై చెప్పారు. కర్ణాటక అక్రమ మద్యం ప్యాకెట్లను సీజ్ చేసి నింధితుడిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ పుల్లయ్య

మండల పరిధిలోని మురడి గ్రామంలో మురడి యూనియన్ బ్యాంక్ఆఫ్ ఇండియా మేనేజర్ పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక మరియు అక్షరాసత్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ పుల్లయ్య మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి, సురక్షబీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన మరియు డిజిటల్ లావాదేవీలు గురించి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, వెలుగు సిసి హొనూక మరియు గ్రామ సంఘం లీడర్లు, సభ్యురాలు, యానిమేటర్లు బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం నూతన కమీషనర్‌గా కిషోర్....



నియమితులైన కమీషనర్ పి.కిషోర్

రాయదుర్గం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రాయదుర్గం మున్సిపల్ నూతన కమీషనర్‌గా పి.కిషోర్‌ను నియమించారు. ఎన్నికల సందర్భంగా కమీషనర్ల బదిలీల్లో భాగంగా రాయదుర్గంకు నందికొట్టూరు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌గా పనిచేస్తున్న కిషోర్‌ను రాయదుర్గంకు నియమించినట్లు తెలిసింది. ఇక్కడ ఉన్న కమీషనర్ షేక్‌అబ్దుల్‌మాలిక్ అనారోగ్యం కారణంగా డిఎంఏకు పంపించనట్లు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలుసింది. నేడు నూతన కమీషర్ కిషోర్ బాధ్యతలు స్వీకరిచనున్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు...

కణేకల్లు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

కణేకల్లులో బుధవారం ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని టైలర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టైలర్ల అసోషియేషన్ నాయకులు మాట్లాడుతూ కుట్టుమిషన్ కనిపెట్టి ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన మిషన్ సృష్టికర్త విలియమ్స్ హావేని టైలర్లు అందరూ కూడా గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంకూడా టైలర్లకు ప్రత్యేకార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక సహాయాన్ని అందించాలని, 55సంవత్సరాల వయస్సు నిండిన టైలర్లకు ఫించన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి టైలర్‌కి సబ్సీడి రుణాలు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. టైలర్‌వృత్తిని నమ్ముకుని చాలా కుటుంబాలు జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు చిక్కన్న, జిఎంబాష, ఖాసీం,వీరేష్, వన్నూరు స్వామి, ఖాజావలి, ఖాజాపీరా, నాగరాజు, శివ, శర్మాస్, విక్రమ్, జాకిర్, చెన్నకేశవులు, తిమ్మప్ప, నాయకులు పెద్ద సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటువేసి గెలిపించండి

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



ప్రచారంకు వచ్చిన మెట్టు విశ్వనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న వైకాపా నాయకులు

వైయస్ఆర్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని, ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపిగా శంరనారాయణను గెలిపించాలని నియోజకవర్గం వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని లింగదహాళ్, కృష్ణాపురం తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పాలన సాగించాడని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి వాటిని అమలు చేసిన ఘటనత ఆయనకే తక్కుతుందన్నారు. కావున ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వేయించి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లింగన్న, శ్రీనివాసులు, విరుపాక్షి, కోటిరెడ్డి, రాజకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశం కాక ముందే కూలీన ఇంటి పైకప్పు...

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఇళ్ల గృహ ప్రవేశం కాకముందే పైకప్పు కూలీంది. బుధవారం పట్టణ సమీపంలోని మల్లాపురంలేవుట్‌లో లబ్దిదారుడు హేమజ్యోతికు జగనన్న పథకం ద్వారా ఇళ్ల మంజూరు చేశారు. ఆమె భర్త వికలాంగుడు కావడంతో తనకు ఇళ్ల నిర్మించుకునేందుకు ఇబ్బందిగా ఉంటుందని 30వ వార్డు కౌన్సిలర్ భర్త గోరంట్ల సత్యనారాయణకు ప్రభుత్వం ద్వారా మంజూరైన మొత్తం రూ.1.80లక్షలు కాదని అదనంగా రూ.1.30లక్షలు ఇచ్చానని ఆయన సొమ్మును అంతా వాడుకొని ఇంటి నిర్మాణంలో నాణ్యత పాటించలేదని తాము ఎంత చెప్పినా పట్టించుకోకుండా నాసిరకంగా ఇళ్ల నిర్మించాడని, ఆ గృహం గృహ ప్రవేశం కాకముందే పై కప్పు కూలీపోయిందని, ఆ సమయంలో మేము ఇంట్లో లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని, నాసిరకంగా నిర్మించిన సత్యనారాయణపై అధికారులు చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

బెలుగుప్ప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో కాలువపల్లి గ్రామంలో వీధి కొళాయిలో నీరు తీసుకురావడానికి హరిజన పెద్దక్క వెళ్లగా 24న అదే గ్రామానికి చెందిన ఈడిగ నీల వర్మ, అతని తండ్రి ఈడిగ వన్నప్ప కులం పేరుతో దూషించి పెద్దక్కను, పెద్దన్నను చేయి చేసుకుని బూతుపదాలతో తిడుతూ ఎవరికి చెబుతారో చెప్పుకోండని దూషించారు. అందులో భాగంగా బుధవారం ఎస్ఐ శివ కేసు నమోదు చేశామని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం

బెలుగుప్ప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైన్స్ దినోత్సవంరోజు పాఠశాలకు సంబంధించిన నమూనాలను పరిశీలించి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక విషయాలను తెలియజేశారని అన్నారు. ఈ నమూనాలను కనీసం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు, సన్‌రైజర్స్ పాఠశాల విద్యార్థులు చేసిన నమూనాలు ఎంతో బాగున్నాయన్నారు. వారు చేసే ప్రయోగాల వల్ల విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఒక ఎంపి, రెండు ఎమ్మెల్యేల సీట్లను కురుబలకు కేటాయించాలని టిడిపి అధినేత చంద్రబాబును కురుబ సంఘం నాయకులు కోరినట్లు తెలిపారు. బుధవారం పుట్టపర్తి సాయిసదన్ అతిధి గృహంలో కురుబ నాయకులు సమావేశమై రాజకీయ అంశాలపై చర్చించారు. ఉమ్మడి జిల్లాలో కురుబలు అధిక సంఖ్యలో ఉన్నారని, రానున్న ఎన్నికలలో టిడిపి తో పాటు ఇతర పార్టీలు కూడా కురుబలకు గుర్తించి తగిన స్థానం కల్పించారని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాలుగు లక్షల మంది కురుబలు ఉన్నారని రాజ్యాధికారికంగా, రాజకీయంగా అణచివేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడు సామకోటి ఆదినారాయణ, కేసాని ఆదినారాయణ, నాయకులు బన్యాల రమేష్, క్రిష్టప్ప, నాగరాజు, బాలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతచెట్లు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - సిపియం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జిల్లా ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

రొద్దం మండలం ఆర్.లోచర్ల గ్రామ రెవెన్యు పొలంలో కొందరు భుస్వాములు ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈత చెట్లను జెసిబితో ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని సిపియం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి సహదేవుడు కు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఈ. ఎస్.వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దన్నలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.లోచర్ల పొలం సర్వే నంబరు 60/2 లో 201 ఎకరాలు కుంట పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇందులో 20 సంవత్సరాలుగా ఈతచెట్లు, వేపచెట్లు వేలాదిగా ఉన్నాయన్నారు. రొద్దం మండలంలోని కల్లుగీత కార్మికులు సుమారు 500 కుటుంబాలు ఈత వనం పై ఆధారపడి బ్రతుకుతున్నాయని, అయితే కంచసముద్రం గ్రామానికి చెందిన కొంతమంది భూస్వాములు స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో జెసిబి యంత్రాలతో ఈత చెట్లను పూర్తిగా ధ్వంసం చేసి కాల్చి బూడిద చేశారన్నారు. ఎక్సైజ్ అధికారులు వెంటనే ఈ ఘటన కు పాల్పడిన వారు ఎంతటి వారైన కఠనమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సహదేవుడు మాట్లాడుతూ వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి సిద్దు, సంఘ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా, పిఎం కిసాన్ పంపిణీ



రైతులకు మెగా చెక్‌ను అందిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా 2,79,580 మంది రైతులకు పిఎం కిసాన్ పథకం క్రింద రూ.55.94 కోట్ల మొత్తాలను పంపిణీ చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిఎంకిసాన్, వైఎస్ఆర్ సున్నవడ్డీ పథకం క్రింద వడ్డీ రాయితీని నేరుగా రైతుల ఖాతాలలోకి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్‌తోపాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయసలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, రైతన్నలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులైన పలువురు రైతులకు మెగా చెక్‌ను అందజేశారు.

## నూతనంగా పది చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం



ఆటోలను ప్రారంభిస్తున్న మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు.

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతనంగా చెత్తసేకరణ ఆటోలను కమీషనర్ అంజయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అంజయ్య మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 20 వార్డులలోను తడిచెత్త, పొడిచెత్త. హానికరమైన చెత్తలను వేర్వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడానికి నూతనంగా పది ఆటోలను ప్రారంభించామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగపరుచుకోవాలన్నారు. చెత్తను రోడ్ల పై వేయకుండా మున్సిపల్ కార్మికులు తీసుకువచ్చే వాహనాలలో వేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ తుంగ ఓబుళపతి,వైస్‌చైర్మెన్‌లు లక్ష్మినారాయణరెడ్డి,తిప్పన్న,కౌన్సిలర్‌లు చెరువు భాస్కర్‌రెడ్డి,సాయిగీత,కోఆప్షన్ మెంబర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బిఐటి కళాశాలలో ఎన్నికల కౌంటింగ్

### - పరిశీలించిన జిల్లా కలెక్టర్

హిందూపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, తదితరులు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఎక్కడ నిర్వహించాలని కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు హిందూపురం ప్రాంతంలోని వివిధ కళాశాలల భవనాలను పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బిఐటి ఇంజనీరింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఇన్‌చార్జ్ రాజారెడ్డికి ఘనసన్మానం

హిందూపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రాజారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వైసిపి హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమితులైన వలివేడు రాజారెడ్డిని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవలే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం నియోజకవర్గంలో పంచాయతీ, వార్డు సమీక్షలు నిర్వహించగా పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు రాజారెడ్డి కృషి చేశారు. ఈ క్రమంలోనే మంత్రి ప్రత్యేకంగా ఎన్నికల పరిశీలకులుగా ఆయనను నియమించినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ హిందూపురం అసెంబ్లీ స్థానంలో వైసిపి గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 2, 3తేదీల్లో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బాలకృష్ణ చైర్మన్‌గా వున్న హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మార్చి 2, 3తేదీల్లో హిందూపురంలో ఉచితంగా ప్రజలకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరానికి క్యాన్సర్ వ్యాధి లక్షణాలు వున్న వారు హాజరై పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు.

## శివాలయానికి ఎంహెచ్ రామాంజి రూ.50 వేలు విరాళం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



విరాళం అందిస్తున్న రామాంజి



ప్రతిష్ఠకు సిద్ధంగా శివలింగం

మండలంలోని చలివెందుల పంచాయతీ రాచపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి వైసిపి యువతనే ఎంహెచ్ రామాంజి 50 వేల రూపాయల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. శివలింగం పానవట్టం, నందీశ్వర తదితర విగ్రహాల కొనుగోలుకు ఈ సొమ్మును వెచ్చించినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి, శంకరప్ప, మహేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందచేసిన సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం చిలమత్తూరు మండలం టేకులోడు అటవీప్రాంతంలో వున్న వడుకులపల్లి శ్రీమారెమ్మ దేవాలయానికి వచ్చే భక్తుల తాగునీటి సౌకర్యం కోసం ఎంహెచ్ రామాంజి తన సొంత నిధులు 1.20 లక్షల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. విరివిగా సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నారని అభినందించారు.

## సచివాలయం ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియను ఆపాలి

### -సచివాలయం ఉద్యోగుల సంఘం వినతి

లేపాక్షి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియను నిలపాలని లేపాక్షి సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందచేశారు. గ్రామ, వార్డు సచివాలయం సిబ్బందిని రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా సర్దుబాటు బదిలీలతో సచివాలయం ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సచివాలయం ఉద్యోగుల పిల్లలకు పరీక్ష, కొంత మంది మెటర్నిటీ సెలవులు, మరికొందరు చైల్డ్‌కేర్ సెలవులు ఇతర అనారోగ్య కారణాలతో సెలవులో వున్నారు. ఈ సమయంలో రేషనలైషన్ ప్రక్రియద్వారా సచివాలయం ఉద్యోగులను సర్దుబాటు బదిలీ చేస్తే సచివాలయం ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రేషనైజేషన్‌లో భాగంగా బదిలీ అయిన వారు సాధారణ బదిలీల్లో నష్టపోయే అవకాశం లేకపోలేదు. తద్వారా మంచి మార్కులు మంచి రా ్యంకు సీనియారిటీ సర్వీసు వున్నా ఈ రేషనలైజేష్ ప్రక్రియ ద్వారా బదిలీ జరిగితే జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లో అవకాశం ఇష్టమున్న చోటుకు బదిలీకి అనర్హత అయ్యే ప్రమాదం వుంది. ప్రస్తుతం సచివాలయం సిబ్బందికి ఇస్తున్న చాలీచాలని జీతాలతో సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తే కుటుంబ, ఆర్థిక, ఆరోగ్య, పిల్లల విద్య పరమైన అన్ని రకాలుగా నష్టపోవాల్సిన పరిస్థితి వున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రేషనలైజేషన్ ప్రక్రియను ఆపి సాధారణ ఎన్నికల తరువాత జరిగే జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లో సచివాలయం సిబ్బందిని సర్దుబాటు చేసి అందరికి అవకాశం కల్పించే విధంగా న్యాయం చేయాలని సచివాలయం సిబ్బంది కోరారు. అనంతరం లేపాక్షి ఎంపిడిఒ వాసుదేవగుప్తకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల సంఘం సభ్యులు రవికుమార్, జ్యోతి, రవికిషోర్, శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, కవిత, గాయత్రి, ఉష, వివిధ సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

04ATP28_04ATP28.qxd 28-02-2024 PM 11:19 Page 1



# పౌర సత్వ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

## - ప్రజల్లో అనైక్యత తీసుకురావడమే బిజెపి ప్రభుత్వ ఎత్తుగడ - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

పౌరసత్వ సవరణ చట్టం 2019 (సిఏఏ) అమలును భారతీయ కమ్యునిస్టు పార్టీ పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ సహాయ కార్యదర్శి నారాయణస్వామితో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. 2019లో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకమని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం కులమతాలను రెచ్చగొట్టి దేశ ప్రజల్లో అనైక్యత తీసుకురావడమే కాకుండా ఇదే మిటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి నిరంకుశ పాలనకు తెర తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ సవరణ చట్టంలో పొందుపరచిన విధంగా పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి ముస్లిం దేశాల్లో ఉన్న హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రిస్టియన్లు, పారశీలకులకు పౌరసత్వం ఇస్తా మని చెబుతున్న బిజెపి పాలకులు స్వదేశంలో ఉన్న వారి పట్లని ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు. కేవలం బిజెపికి ఓటు వేసే వారికి మాత్రమే భారత పౌరసత్వంలో అవకాశం కల్పించి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బిజెపి పాలనను వ్యతిరేకిస్తున్న వారెవరైనా పౌరసత్వం ధృవీకరించుకోవాలంటే వంశ పారంపర్యంగా వస్తున్న కుల వారసత్వ పత్రాలు సమర్పించాల్సి వస్తోందని ప్రస్తుత పరిస్థితుల్లో ఎలా సాధ్య పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే హిందువులకు పౌరసత్వమిస్తున్నామంటున్నారే గాని అందులో బిజెపికి ఓటు వేసే వారికి మాత్రం పౌరసత్వం ఇచ్చే విధంగా కేంద్రం యోచిస్తోందని దీంతో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడట్టేనని అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గమైన చట్టాన్ని 2024 ఎన్నికల ముం దే అమలులోకి తెచ్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్ని స్తోందని అన్ని వర్గాల ప్రజలు, లౌకిక వాదులు, ప్రజా తంత్ర శక్తులు దేశ సంక్షేమం కోరే ప్రతి ఒక్క రూ కేంద్రం వేస్తున్న ఎత్తుగడను అర్థం చేసుకోవాలని సూచించారు. గతంలో వైసీపీ, టిడిపి ఎంపిలు సైతం సిఏఏకు అనుకూలంగా పార్లమెంట్‌లో మ ద్దతు పలికారని గుర్తు చేశారు. అంతే కాకుండా పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల నుంచి ఢిల్లీ వెళ్లే రైతులను ఆయా పోలీసుల ద్వారా అడ్డు కుంటూ హింసాకాండకు బిజెపి పాలకులు వెనుకాడటం లేదని దుమ్మెత్తి పోశారు. అలాంటి మతతత్వ బిజెపిని గద్దె దింపాలని, ఆ పార్టీకి మద్దతు తెలు పుతు న్న వైసీపీ టిడిపిలను ఇంటికి సాగనంపాలన్నారు. అందుకోసం లౌకిక పార్టీలు, ప్రజా తంత్ర శక్తులు కలిసి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# విష సర్పాల పాలిట సింహస్వప్నం ఈడిగ వెంకటప్ప అనారోగ్యంతో మృతి

## - పార్థివ దేహాన్ని సందర్శించి సంతాపాన్ని తెలియజేసిన జో నల్ ఇన్‌చార్జ్ వైసీపి యువ నేత వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి

కూడేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగల గ్రామంలో బుధవారం ఈడిగ వెంకటప్ప (76) అనారోగ్యంతో మృతి చెందారు. ఇందులో భాగంగా వివరాల్లోకి వెళితే.. ఈడిగ వెంకటప్ప అంటే కలగళ్ల చుట్టుపక్కల గ్రామాల్లో తెలియని వారు ఉండరు. ఏ ఇంట్లో విష సర్పాలు సంచరించిన సంఘటన స్థలానికి చేరుకొని సదరుపామును గరుడరేఖ కలిగి నటువంటి తన కుడి చేతితో పామును పట్టుకొని అడవిలో వదిలేవాడు. 35 సంవత్సరాల క్రితం కలగళ్ల గ్రామంలో అడవులలో చిన్నపాటి గొర్రె పిల్లలను ఒక కొండచిలువ రోజు మింగుతూ ఉండేది గ్రామంలోప్రతిరోజు గొర్రెపిల్లలు పోతుండడంతో సదరు గొర్రెల కాపరులు బోరుమని విలపించేవారు. ఈ విషయం కాస్త ఆ నోట ఈ నోట పడి ఈడిగ వెంకటప్ప సమాచారం చేరవేశారు. సమాచారం అందిన వెంటనే గ్రామ ప్రజలు వద్దంటున్న ధైర్యంతో ఈదుల చెట్ల వద్దకు వెళ్లాడు చెట్ల పొదల్లో చెట్టుకు చుట్టు ఉన్న కొండచిలువను గమనించాడు వెంటనే అతనిని గమనించిన కొండ చిలువ ఒక్కసారిగా ఈడిగ వెంకటప్పపై గట్టిగా పట్టుపట్టింది. అంత పట్టు పట్టిన చెదరని ధైర్యంతో చాకచక్యంగా ఆ పట్టు నుంచి తప్పించుకొని ఈత ముళ్ల సహాయంతో కొండ చిలువ నోటిని కుట్టి ఆ యొక్క కొండ చిలువను ఒక గోనె సంచులోకి వేసుకొని గ్రామంలో వచ్చాడు. అతనిని చూసిన గ్రామప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గోనె సంచి విప్పగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 అడుగులు పొడవుతో ఉన్న కొండ చిలువను చూసి అవాక్కయ్యారు. వెంటనే గ్రామస్తులంతా అతని ధైర్యం చూసి బందీగా ఉన్నటువంటి కొండ చిలువతో అతని ఫోటో దిగాలని ఆకాంక్షించారు. ఇది ఆ నోటా పడి అటవీ శాఖ అధికారులు సమాచారం ఇవ్వగా వారు వచ్చిన ఈ యొక్క కొండ చిలువను స్వా ధీనం చేసుకుని అడవిలో వదిలేశారు. ఇంతటి ధైర్యశాలి గల ఈడిగ వెంక టప్ప మరణం కలగళ్ల చుట్టుపక్కల గ్రామాల వారు జీర్ణించుకోలేక పోతున్నామని తెలిపారు. వెంకటప్ప వార్త విని గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఈ యొక్క ఈడిగ వెంకటప్ప పార్థివ దేహాన్ని ఉరవకొండ నియోజకవర్గం జోనల్ ఇన్‌చార్జ్ అయినటువంటి విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి సందర్శించి సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా అండగాఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలగళ్ల సర్పంచు సువర్ణమ్మ, ఎంపిటిసి ఓబులమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఈడిగ వెంకటప్ప (ఫైల్‌ఫోటో)



మెడలో విష సర్పంతో ఈడిగ వెంకటప్ప (ఫైల్‌ఫోటో)



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వైసీపీ నేత ప్రణయ్‌రెడ్డి

# అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులను ఆకట్టుకున్న జియాలజికల్ సైన్స్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్న దృశ్యం



ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జియాలజీ విభాగంలో జియాలాజికల్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి హాజరు అయ్యి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు పొరవ్యవస్థ, భూమి అంతర్భాగం, శిలాచక్రం, భౌమకాలమాన పట్టిక, వివృత గని, అగ్ని పర్వతాలు, భూకంపాలు, హిమాలయ పర్వతాలు, సముద్ర పొరలు, అంతర్భౌమ జలాలు, రిమోట్‌సెన్సింగ్ మొదలైన వివిధ రకాల మోడల్స్‌ను విద్యార్థులు యక్కగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యి, ప్రదర్శించిన మోడల్స్‌ని వీక్షించి వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జడ్జిలుగా డా.అమృతలక్ష్మి, డా.చంద్రశేఖర్‌రెడ్డి వ్యవ హరించి ఉత్తమంగా ప్రదర్శన కనబరిచిన ఆర్.గీతాంజలి, పి.శ్వేత, బి.తనూ జలను మొదటి ముగ్గురుగా నిర్ణయించి వారికి మెమొంటోలు, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిటి స్టార్ కాలేజ్ కోఆర్డినటేర్ డా.పల్లవి, జియాలజీ విభాగాధిపతి డా.పద్మశ్రీ డా.నాగలక్ష్మి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో సైన్స్ దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నగరంఒలని కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించా రు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదిన మనము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటా మని, ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రీయ పరిశోధనలలో మనకు 40వ స్థానంలో ఉన్నాము చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండింగ్ చేయ డంలో భార తదేశం మొదటి దేశంగా అవతరించి ందని, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో మనము ఎంతో పురోగతిని సాధిం చామన్నారు. భారతీయ భౌతిక శాస్త్ర వేత్త సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ 1928లో రామన్ ఎఫెక్ట్‌ను ఆవిష్కరించారు. ఆ రోజునే మనము సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ ఆవిష్క రణకుగాను సివి రామ న్‌కు 1930లో భౌతిక శాస్త్రానికి నోబెల్ బహుమతి లభించిందని, ఒక భారతీ యుడు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందు కోవడం చాలా అరుదైన విషయ మన్నారు. విద్యార్థులను అనంతరం ఏజిఎం విద్యా ర్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించి, వచ్చిన ఆహుతులను ఆకట్టుకున్న వాటికి బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు మ్, కోఆర్డినే టర్ శ్రీనివాసరావు, ఏవో గోపాల్, డీన్లు సిరాజుద్దీన్, అప్పల నాయుడు, మహేష్, సైన్స్ అధ్యాపక బృందం, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు నీరజ, భారతి పాల్గొన్నారు.



సైన్స్ నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

# గాఢ నిద్రలోపంచాయితీ అధికారులు

## ..పారిశుద్ధ్యం కరువైన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు భాగం

కూడేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు భాగాన చెత్త నిండిపోయి పేడతో ఎరువు దిబ్బగా మారి దుర్గంధంతో తాండవిస్తోంది. పలు మార్లు వార్త పత్రిక ద్వారా ప్రచురించినప్పటికీ పంచాయితీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని కూడేరు సచివాలయం-1 కూడేరు సచివాలయం-2 రెండు సచివాలయాలు ఉన్నప్పటికీ స్థానిక హైవే రోడ్డులో మాత్రం ఎక్కడ వేసి గొంగళి అక్కడే అన్నట్టుగా తయారయ్యాయి. ఇది ఒక్కటే కాకుండా విద్యుత్ ఆఫీస్ ముందు భాగాన కూడా చెత్త దిబ్బలు తాండవిస్తున్నాయి. పలు మార్లు అధికారులు విన్నవించినప్పటికీ అధికారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సంకల్ప పేరుతో పారిశుద్ధ్య కార్మికుల ఏర్పరచిన వారి యొక్క సేవలను వినియోగించుకోవడంలో పంచాయితీ అధికారులు విఫలమయ్యారనే చెప్పాలి. దయచేసి ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు చెత్తను తీసివేసి దుర్గంధం, వెదజల్లకుండా పారిశుద్ధ్యం చేయాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.



ఎరువు దిబ్బ వేసిన దృశ్యం

# బ్లాసమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే

## - ఆకట్టుకున్న విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు





సైన్స్ డే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న బ్లాసమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం సైన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు. వీటిలో వివిధ రకాల విత్తనం కలిగిన పండ్లు, కూరగాయలు, విత్తనం లేని పండ్లు, పెద్ద బ్రిడ్జిలు, భవనాలు వాటి కట్టడాలు, హ్యూమన్ బాడీలోని అవయవాలను ప్రాజెక్టులు రూపొందించి అక్కడికి వచ్చిన వారికి క్లుప ్తంగా వివరించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులు చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్, డైరెక్టర్లు, ఉపాధ్యాయునీయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్‌డే

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు లో ఉన్న పాపంపేటలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాం డెంట్ రామచంద్ర పాల్గొని నిత్య జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్య తను గురించి విద్యార్థులకు తెలియజే శారు. విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయినీ, ఉపా ధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన వివిధ నమూనాలను, సైన్స్ ప్రయోగాలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను చూడటానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర విద్యా ర్థులం దరూ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జబీనా, ఏఓ బాషా, రోజా, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.



సైన్స్ నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

# ఐకార్ గుర్తింపు సాధించిన శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల



మాట్లాడుతున్న కళాశాల ప్రతినిధులు

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలకు జాతీయ స్థాయిలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్), బిఎస్సీ (హాన్స్) అగ్రికల్చర్ వ్యవసాయ శాస్త్రానికి,ఈ వ్యవసాయ కళాశా లకు ఐసిఎఆర్ గుర్తింపు ఫిబ్రవరి 2029వరకు అనగా ఐదు సంవత్సరాలు గుర్తింపు అక్రిడిటెషన్ ప్రకటించిందని కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ వ్యవసాయ కళాశాల ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంటూ, శ్రీ బాలాజీ విద్యా సంస్థ ఆధ్వర్యంలో పని చేస్తోంది. ఈ కళాశాలకు ఫౌండర్ అండ్ సెక్రెటరీ, కరస్పాండెంట్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఈ సందర్భంగా విద్యార్థులను అసోషియేట్ డీన్ డాక్టర్ బి.రవీంద్రనాథ్‌రెడ్డిని, బోధన, బోధనేతర సిబ్బందిని అభినందించారు. ఈ రోజు జరిగిన అభినందన సభలో పల్లె సిం ధూర, డా.శ్రీనివాసులురెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఎన్.శంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎన్‌ఎస్ రెడ్డి అసోషియేట్ డీన్, ప్రిన్సిపాల్స్ డా.సుబ్బారావు, డా.మన్మథేశ్వరరెడ్డి, డా.బాలాజీ కళాశాల డాక్టర్ రమేష్, పివికెకె, ఐటి వైభవ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్‌లో కూడా సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌దే

## - అభివృద్ధి చేసిన వైసీపీకి మద్దతునివ్వండి - బఅర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమాన్ని ఆపకుండా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 29వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సైఫుల్లా బేగ్‌తో కలిసి ఇంటిఇంటికీ వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అంది, సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ఆట్లాడుతూ.. వైసీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సుపరి పాలన కొనసాగిందన్నారు. ముస్లిం మైనార్టీలకు వైసీపీ పాలనలో అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగ బద్ద పదవులు, నామినేటెడ్ పదవుల్లో ముస్లిం మైనార్టీలకు గతంలో ఎన్నడూ లేని రీతలో ప్రాధాన్య త కల్పించామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మైనార్టీలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవర్నీ ఉపేక్షించం

## - పేకాటలో పట్టుబడిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ
## - మిగతా పేకాట రాయుళ్లతోపాటే సదరు హెడ్‌కానిస్టేబుల్‌పై చట్టపరమైన చర్యలు

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవర్నీ ఉపేక్షించమని జిల్లా ఎస్పీ కెకె అన్బురాజన్ స్పష్టంచేశారు. పేకాటలో పట్టుబడిన అనంతపురం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. వివరాలు.. బుక్కరాయ సముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలో కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు మంగళవారం సాయంత్రం సమాచారం అందింది. జిల్లా ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పోలీసులు, జిల్లా స్పెషల్ టీం దాడులు నిర్వహించారు. ఆ సందర్భంగా 17 మంది పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. వీరి నుంచి రూ. 31,600, నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పట్టుబడిన వారిలో అనంతపురం ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ కూడా ఉన్నారు. మిగతా పేకాట రాయుళ్లతోపాటు సదరు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఏపి గేమింగ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అంతేకాకుండా శాఖాపరమైన చర్యలులో భాగంగా సదరు హెడ్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అక్రమాలలో తలదూర్చినా లేదా పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ బహిరంగ సభ విజయవంతం

## - తరలివచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సిపిఐ, సీపీఎం
## - ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రవికృప రామానాయుడు

కూడేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రవికృప రామానాయుడు ఆధ్వర్యంలో ఆయన స్వగృహములో సిపిఐ సిపిఎం నాయకులుతో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రామానాయుడు మాట్లాడుతూ.. అనంతపురంలోని జూనియర్ క ఆలేజీ మైదానంలో బారీ బహిరంగ సభకు అశేష జనవాహిని తరలి రావడంతో న్యాయ సాధన బహిరంగ సభ విజయవంతం కావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బహిరంగ సభ విజయవంతం కావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బహిరంగ సభ సమావేశం విజయవంతం కావడానికి సిపిఐ, సీపీఎం పార్టీ నాయకులు ఎంతో చొరవ చూపారని ఈ సందర్భంగా వామపక్ష నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ స్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి హరి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కరుట్లపల్లి రమణ, సిపిఐ నాయ కులు జె.మల్లికార్జున, బోయ రమణ, పెరుగు సంగప్ప, గోపాల్, కురుగుంట మనోహర్, వెంకటే షులు, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీ రాములు, రమణప్ప, సిపిఎం జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మండల కార్యదర్శి వెంకటేషులు, రామాంజినే యులు, వీరన్న, ఎంఎం హళ్లి నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రవికృప రామానాయుడు

# బట్టలు అందంగా మలిచి అందాన్ని పెంచేవాడు టైలర్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బట్టలు అందంగా మలిచి అందాన్ని పెంచేవాడు టైలర్ అని వైకుంఠం మధుకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం చంద్రన్న టైలర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు అర్బన్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి కుమారుడు వైకుంఠం మధుకర్ చౌదరి హాజరై కేక్ కట్ చేసి టైలర్స్‌కు టైలర్స్‌డే శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా వైకుంఠం మధుకర్ చౌదరి మాట్లాడుతూ.. బట్టలు కుట్టి బట్టకు పరిపూ ర్ణమైన అందం తీసుకువచ్చే టైలర్ శ్రమ వెలకట్టలేనిదన్నారు. టైలర్స్ సంక్షమ్రానికి ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలోకి రాగానే టైలర్ సంక్షేమ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. టిఎన్‌టి యుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ.. టైలర్ సోదరి, సోదరులు స్వశక్తితో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వాలు చేయూతను అందించాలన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి టైలర్ అందరికీ పదివేలు రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు టైలర్ షాప్ యజమానులకు ఇవ్వడం మాట తప్పడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషా, చంద్రన్న టైలర్ యూనియన్ అధ్యక్షుడు ముత్యాలు, పూల బాషా, సాయికుమార్, నిట్టూరు శివాజీ, సిరివాటి వన్నూరు, శీనా, ఉమాదేవి, వాణి, రాధిక, పార్వతి, నాగరాజు, బాబావలి, నౌషాద్, కమ్మగిరి, స్వామి, సలీం, బుట్టా మురళీ తది తరులు పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న వైకుంఠం మధుకర్ చౌదరి

# శాస్త్రీయ విజ్ఞానంతోనే మానవ అభివృద్ధి సాధ్యం - రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మానవ అభివృద్ధి అనేక శాస్త్రీయ విజ్ఞానంతోనే సాధ్యమవుతుదని జన విజ్ఞా న వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక నగర క మిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని నవోదయ కాలనీలో గల గిరిజన గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కె.పార్వతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుం దని అన్నారు. శాస్త్రీ య విజ్ఞానం అభివృద్ధి చెందినంత కాలం మానవ అభి వృద్ధి జరుగుతూనే ఉంటుందని ఇప్పటి నుంచి మీరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమాజం లోని ప్రజలను చైతన్య వంతులుగా చేయాలంటే శాస్త్రీయ విజ్ఞానంపై ప్రభు త్వాలు అవగాహన కల్పించాలని కానీ నేటి ప్రభుత్వాలు శాస్త్రీయ విజ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అశాస్త్రీయ విధా నాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా బాధాకరమని జన విజ్ఞాన వేదిక నగర గౌరవ అధ్యక్షురాలు డా.పి. ప్రసూన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవి వి నగర అధ్యక్ష కార్యదర్శిలు రామిరెడ్డి, వీరరాజు, నాయకులు గాంగే నా యక్, విజయలక్ష్మి, రామకృష్ణ, ప్రసాదరెడ్డి, ప్రసాద్, తిప్పేస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్తలు



పాల్గొన్న విద్యార్థులు

# రాయలసీమపై బిజెపి ఫోకస్

మొదటిపేజీ తరువాయి... ధర్మవరం శాసనసభ స్థానం టికెట్‌ను టిడిపి-జనసేన కూటమితో బిజెపి పొత్తులో భాగంగా తమకే సీటు వస్తుందని గోనుగుంట్ల సూర్యానారాయణ మద్దతు దారులు ధీమాతో ఉన్నారు. అలాగే రాయలసీమలోని రాజంపేట లోక్ సభ స్థానం నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, హిందూపురం లోక్ సభ స్థానం నుంచి బిజెపి ముఖ్యులు సత్యకుమార్, విష్ణువర్దన్‌రెడ్డి, కాకినాడ శక్తిపీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద స్వామి బిజెపి తరుపున పోటీ చేయాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. పొద్దుటూరు ప్రాంతానికి చెందిన సత్యకుమార్, దేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో మంచి సంబంధాలు ఉన్నాయి. టికెట్ తనకే వస్తుందని సత్యకుమార్ ఇటీవల కాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బిజెపి నేత విష్ణువర్దన్‌రెడ్డి కూడా హిందూపురం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ లోక్ సభ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. కాకినాడ శక్తి పీఠం పరిపూర్ణానంద స్వామి అయితే ఏకంగా పెనుకొండలో ఇల్లు తీసుకుని హిందూపురం లోక్ సభ టికెట్ తనకేనంటూ ప్రచార కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. టిడిపితో పొత్తు ఉన్నా లేకపోయినా బిజెపి తరుపున బరిలోకి దిగేది తానేనంటూ పరిపూర్ణా నంద స్వామి ధీమాతో ఉన్నారు. ఈ విధంగా రాయలసీమ జిల్లాలపై బిజెపి ఫోకస్ పెట్టిందని చెప్పవచ్చు. బిజెపికి సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం నేతలు పలు చోట్ల ఆసక్తి చూపడం లేదు. బిజెపితో పొత్తువల్ల తమ సీట్లకే ఎసరు వస్తోందని పలువురుటిడిపి నేతలు ఆక్రోశంతో ఉన్నారు. చివరకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచిచూడా ల్సిందే.

**పట్టు వీడని పరిటాల శ్రీరామ్ :**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున బరిలో దిగి తన సత్తా ఏంటో చాటాలని ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్టుదలతో ఉన్నారు. ఇటీవల టిడిపి యువనాయకుడు నారా లోకేష్‌ను పరిటాల శ్రీరామ్‌కలిసి ధర్మవరం టికెట్ కోసం సమాలోచనలు చేసినట్లు తెలియవచ్చింది. ఆ సందర్భంగా ధర్మవరం టికెట్ మీకేనంటూ నారా లోకేష్ స్పష్టంగా పరిటాల శ్రీరామ్‌కు హామీ ఇచ్చారని పరిటాల వర్గీయులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్‌లో యువనాయకుడు నారా లోకేష్‌ను పరిటాల కుటుంబీకులు కలిసి ధర్మవరం టికెట్ తమకే కావాలని పట్టుబట్టినట్లు టికెట్టు ఖరారు చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. ఇందులో భాగంగా మార్చి 4, 5 తేదీల్లో ప్రకటించే టిడిపి అభ్యర్థుల జాబితాలో మీ పేరు ఉంటుందని నారా లోకేష్ చెప్పినట్లు పరిటాల మద్దతు దారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞానమ్మ గురువారం నుంచి ధర్మవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి దిగుతున్నట్లు తెలియవచ్చింది.

# వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు రాయితీ పంపిణీ

మొదటిపేజీ తరువాయి... పథకం కింద 2023-24వ ఏడాది మూడవ విడతగా 2 వేల చొప్పున జిల్లాలోని 2,94,353 మంది రైతన్నల ఖాతాల్లో 59.01 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంటల రుణాలు కింద రబీ 2021-22, ఖరీఫ్ 2022కు సంబంధించి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 83,534 మంది రైతులకు 17.25 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన సాయాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతులకు తోడుగా నిలస్తూ వారి కుటుంబాలకు ఆదుకుంటున్నారన్నారు. ఇందుకు రైతుల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండలం నిజవల్లి గ్రామానికి చెందిన రైతు ఎన్.బాబు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడడం సంతోషంగా వుందన్నారు. అనంతరం రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ 2023-24కు 3వ విడత కింద 59.01 కోట్ల మెగా చెక్కును, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల కింద 17.25 కోట్ల మెగా చెక్కులను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, రైతులు, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలియచేశారు.